Jai Bheem !

Jai Telangana !!

తెలంగాణ లేబర్ పార్టీ

TLP



# TELANGANA LABOUR PARTY

(Registered Political Party)


**GORRE RAMESH,** M.A.LL.B.,
ADVOCATE, HIGH COURT OF TELANGANA
& STATE PRESIDENT

**D. JANAKI RAMA RAO**
STATE VICE PRESIDENT

**K. RAMANATHAM**
STATE SECRETARY GENERAL


Date : 15/11/18

శ్రమయేవ పూజితే !

కృషితో నాస్తి దుర్భిక్షం!!

# తెలంగాణ లేబర్ పార్టీ

## ఎన్నికల ప్రణాళిక - 2018

తెలంగాణ ప్రజలకు నమస్సుమాంజలులతో....

దేశానికి స్వాతంత్ర్యం రాకముందు 200 సంవత్సరాలు బ్రిటీష్ వాళ్ళకు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 70 సం॥లుగా భూస్వాములకు, పెత్తందార్లకు, పెట్టుబడి దార్లకు, పారిశ్రామికవేత్తలకు పాలేర్లుగా, కూలీలుగా మారి బ్రతుకుచున్నాము. అధికారంలేక, భూమిలేక, విద్యలేక, వైద్యంలేక, ఉద్యోగాలులేక, ఉపాధిలేక బానిస జీవితాలు గడుపుతూ ఇప్పటికి కటిక దరిద్రం అనుభవిస్తున్నాము. అందుకే పేదలకు రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా **"తెలంగాణ లేబర్ పార్టీ" (TLP)** ఆవిర్భవించింది.

1. తెలంగాణలో ఉన్న 2కోట్ల ఎకరాల మిగులు భూమిని భూమిలేని 40 లక్షల పేద కుటుంబాలకు 5 ఎకరాల చొప్పున పంచుతాము.
2. వ్యవసాయానికి సరిపడా ఉచిత విద్యుత్తు, నీరు, ఎరువులు, పంటలకు భీమా సౌకర్యం కల్పించి, భూసంస్కరణ చట్టాలు ఖచ్చితంగా అమలు చేస్తాం.
3. ప్రభుత్వం పేదలకు పంచిన 25 లక్షల ఎకరాల భూములు భూస్వాముల చేతుల్లోకి వెళ్ళినాయి. వాటిని స్వాధీనం చేసుకొని తిరిగి పేదలకు పంపిణీ చేస్తాము.
4. రైతులకు ఋణమాఫీ, 24 గం॥ విద్యుత్తు సరఫరా, నష్టపోయిన పంటకు ఎకరాకు 10 వేల రూపాయలు నష్టపరిహారం. నాణ్యమైన విత్తనాలు అందిస్తాము. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి పంటలకు మద్దతు ధర ప్రభుత్వమే నిర్ణయించేలా చట్టాలు చేస్తాం.
5. వేదపాఠశాలలు ఏర్పాటు చేసి అన్ని వర్గాల విద్యార్థులకు ఉచిత విద్య నందిస్తాము. వారిని దేవాలయాల్లో పూజారులుగా నియమిస్తూ దేవాలయ భూములు కేటాయిస్తాము.
6. అందరికి ఒకే విధమైన విద్యావిధానాన్ని ప్రవేశపెడ్తాము. ప్రైవేట్ విద్యను రద్దు చేస్తాము. విద్యావ్యవస్థకు స్వయం ప్రతిపత్తిని కల్పిస్తాము. (అటానమస్ బాడి). యుఎస్ఎ మాదిరిగా తెలంగాణలో కామన్ స్కూలు పద్ధతిని అమలు చేస్తాం. 20% బడ్జెట్‌ను విద్యారంగానికే కేటాయిస్తాము. 1వ తరగతి నుండి పిజి వరకు బాలబాలికలందరికి ఉచిత బస్‌పాస్ సౌకర్యం కల్పిస్తాము
7. బాలబాలికలకు నిర్బంధ విద్యను అందించి, బాలకార్మిక వ్యవస్థను రద్దుచేసి, బాలకార్మిక చట్టాన్ని ఖచ్చితంగా అమలుచేస్తాము. వారి హక్కులను రక్షిస్తాము.
8. మండలానికో రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలు ఏర్పాటు చేసి,పిజి వరకు ఉచిత ఇంగ్లీషు మీడియం విద్యనందిస్తాము.
9. పేదలందరికి ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తాము. ప్రతి ఊరికి ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు చేస్తాము. ప్రతి జిల్లాకు సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ ఏర్పాటు చేస్తాము.


HEAD OFFICE : H.No. 8-2-293/82/BJR/A/1, BJR Nagar, Film Nagar, Jubilee Hills, Hyderabad-500 096. Telangana.
Cell : 9394843933, 8341541281



# TELANGANA LABOUR PARTY

**(Registered Political Party)**

**GORRE RAMESH,** M.A.LL.B.,
ADVOCATE, HIGH COURT OF TELANGANA
& STATE PRESIDENT

**D. JANAKI RAMA RAO**
STATE VICE PRESIDENT

**K. RAMANATHAM**
STATE SECRETARY GENERAL

Date : ..........................

10. కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికడతాం. జిల్లా వైద్య కేంద్రాలలో అత్యవసర సర్వీసుల క్రింద హెలికాప్టర్ ఏర్పాటు చేస్తాం.
11. తెలంగాణలో ఉన్న కోటిమంది నిరుద్యోగులకు ఉద్యోగ, స్వయం ఉపాధి కల్పిస్తూ, ప్రతి నిరుద్యోగికి నెలకు రూ॥ 5000 జీవనభృతి అందిస్తాము. అన్ని రంగాలలో పనిచేస్తున్న మహిళలకు పురుషులతో పాటు సమాన వేతనం అందేలా కృషి చేస్తాం.
12. తెలంగాణకు అంబేద్కర్ రాష్ట్రంగా, 31 జిల్లాలకు రామ్‌జీగోండ్, లక్ష్మణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ, అబుల్ కలాం ఆజాద్, జ్యోతిబాపూలే, జగ్జీవన్‌రాం, కాళోజి నారాయణరావు, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, రామ్‌నారాయణరెడ్డి, జి. వెంకటస్వామి, మదర్ థెరిస్సా, కాన్షీరాంల పేర్లను నామకరణం చేస్తాము.
13. తెలంగాణ అమరవీరుల కుటుంబానికి 20 లక్షల ఆర్థిక సహాయము,120" స్థూపాన్ని ట్యాంకుబండ్‌పై ఏర్పాటు చేస్తాం. వారికి ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం కల్పిస్తాం.
14. అన్ని కార్పొరేషన్లలో, మున్సిపల్, మండల, గ్రామాల పరిధుల్లో నిరుపేదలకు 200 గజాల ఇండ్ల స్థలాలిచ్చి, స్వంత ఇండ్లు నిర్మించి ఇస్తాము.
15. గిరిజనుల చట్టాలైన 1/70 అమలుచేస్తూ,10 వేలుజనాభా వున్న గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేస్తాము.
16. ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీలకు పూర్తి రక్షణ కల్పిస్తూ,బడ్జెట్‌లో 60% కేటాయించి అభివృద్ధి పరుస్తాము.హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతాము. ఎస్‌సి, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను సక్రమంగా అమలు చేస్తాం.
17. వెనుకబడిన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ లందరికి 80 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తాం.
18. కులవృత్తుల వారికి ప్రత్యేక మంత్రిత్వశాఖ మరియు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 20 లక్షల వరకు ఎలాంటి గ్యారంటీ లేకుండా రుణాలు మంజూరు చేస్తాము.
19. కులమతాలకు అతీతంగా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించి వారు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేవరకు అవి కొనసాగిస్తాము.
20. ప్రభుత్వ రాయితీలు పొందుతున్న ప్రైవేట్ సంస్థలలో రిజర్వేషన్లు కల్పించుటకు చట్టం తీసుకువస్తాము.
21. అగ్రవర్ణాలలో ఆర్థికంగా, విద్యాపరంగా, ఉద్యోగపరంగా వెనుకబడినవారికి అన్ని రంగాలలో రిజర్వేషన్లు కల్పించి వారి సమగ్ర అభివృద్ధికి కృషిచేస్తాము.
22. సంఘటిత, అసంఘటిత శ్రామిక, కార్మికుల హక్కులను పరిరక్షిస్తాం. చట్టాలు చిత్తశుద్ధితో అమలు చేస్తాం. రూ॥ 20,000/-లు ప్రతి కార్మికుడు వేతనం పొందేలా చట్టం తీసుకువస్తాము.
23. పార్లమెంట్‌లో మహిళాబిల్లును ప్రవేశపెట్టుటకు కృషి చేస్తాము. వారికి సంబంధించిన వరకట్నం, గృహహింస చట్టాలను ఖచ్చితంగా అమలు చేస్తాము.
24. పుట్టిన ప్రతి ఆడపిల్ల పేరుమీద 20,000రూ॥లు బ్యాంకులో డిపాజిట్ చేస్తాము.
25. మునిసిపల్ కార్మికుల జీతాలను నియామకం తేది నుండి కనీస వేతనం 30000 రూ॥లు చెల్లిస్తాము. మునిసిపల్ కార్మికుల పిల్లలని మునిసిపల్ పాఠశాలల్లో చదివిస్తాము. మునిసిపల్ కార్మికులు, వారి పిల్లలకు మునిసిపల్ ద్వారానే ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తాము.

Jai Bheem !

Jai Telangana !!

తెలంగాణ లేబర్ పార్టీ

TLP



# TELANGANA LABOUR PARTY

**(Registered Political Party)**


**GORRE RAMESH,** M.A.LL.B.,
ADVOCATE, HIGH COURT OF TELANGANA
& STATE PRESIDENT

**D. JANAKI RAMA RAO**
STATE VICE PRESIDENT

**K. RAMANATHAM**
STATE SECRETARY GENERAL


Date : ..........................

మునిసిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రస్తుతమున్నటువంటి పారిశుద్ధ్యం అనే పదాన్ని తొలగించి వారిని గ్రేడ: డి ఉద్యోగులుగా పరిగణిస్తాం. మునిసిపాలిటీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్టు వర్కర్స్ అనే పదాన్ని తొలగించి వారినే డైరెక్టు నియామకాలు జరిపి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తాము.

26. పదవీ విరమణ సమాచారం ప్రభుత్వానికి అందిన వెంటనే కొత్త నోటిఫికేషన్ జారీ చేయబడును.
27. తోళ్ళ పరిశ్రమను ఆధునీకరించి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి తోళ్ళ పరిశ్రమను జాతీయ ఉత్పత్తి రంగంలో చేర్చబడును.
28. యువ న్యాయవాదులకు 5 సం॥ల వరకు నెలకు 10 వేల రూ॥ చొప్పున స్టైఫండ్ మరియు లైబ్రరీ కోసం రూ॥ 10 లక్షలు ఋణసహాయం అందిస్తాము.
29. వడ్డెర కులస్థులకు మాత్రమే క్వారీస్ కేటాయిస్తాము. క్వారీస్ నిర్వహణకు రూ॥10 లక్షల వరకు ఋణాలు మంజూరు చేస్తాం. రాయితీలు కల్పిస్తాం.
30. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ప్రతి మండలానికి ఒక ఆశ్రమం ఏర్పాటు చేస్తాము. వికలాంగులకు 5 వేల రూ॥ పెన్షన్ అందజేస్తాము.
31. కంపెనీలు, పరిశ్రమలు స్థాపన కోసం భూములు ఇచ్చినవారికి అదే సంస్థలలో భాగస్వామ్యం కల్పిస్తాము.
32. దళితులు, క్రిస్టియన్లు, ముస్లింలకు, మహిళలకు పూర్తి రక్షణ కల్పిస్తాం. వారిని అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి పరుస్తాము.
33. ఉచిత మిక్సీలు, గ్రైండర్లు, ఫ్యాన్లు, పాలిచ్చే ఆవులు, మేకలను దేశ ప్రజలందరికి అందిస్తాం.
34. రాష్ట్రంలో ఖాళీగా వున్న 3 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. ప్రైవేట్ సంస్థల్లో స్థానికులకే అవకాశాలు కల్పిస్తాం.
35. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని బడ్జెట్‌లో విద్య, వైద్యానికి కేటాయిస్తాము.
36. గ్రామ సర్పంచ్‌కి రూ॥ 25,000, ఉపసర్పంచ్‌కి 15,000, వార్డ్ మెంబర్‌కి 5,000 లు గౌరవ వేతనం అందచేస్తాము.
37. ప్రతి ఆడపిల్ల పెళ్ళికి రూ॥2,00,000లు ఆర్థిక సహాయం అందచేస్తాము.
38. కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న జంటలకు 5,00,000 ఆర్థిక సహాయం, గృహవసతి, ఉద్యోగ అవకాశాలు కల్పించబడును.
39. దేవాలయాలలో పూజారులుగా పనిచేస్తున్నవారికి 25,000 రూ॥లు వేతనంగా చెల్లిస్తాము. ఆలయ భూములు వారికే కేటాయిస్తాము.
40. అవినీతిరహిత పాలన అందిస్తాము. అవినీతి అధికారులను, ప్రజాప్రతినిధులను జైలుకు పంపిస్తాము.
41. పేదవర్గాలకు చెందిన స్త్రీలు గర్భవతి ఐనప్పటినుండి ప్రసవించిన తరువాత సంవత్సరం వరకు నెలకు 3000/-లు పెన్షన్ చెల్లించబడును.
42. చేనేత, గీత కార్మికుల అభివృద్ధికి కృషి చేస్తాం.
43. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరిస్తాం.


HEAD OFFICE : H.No. 8-2-293/82/BJR/A/1, BJR Nagar, Film Nagar, Jubilee Hills, Hyderabad-500 096. Telangana.
Cell : 9394843933, 8341541281

Jai Bheem !

Jai Telangana !!

తెలంగాణ లేబర్ పార్టీ

TLP



# TELANGANA LABOUR PARTY

**(Registered Political Party)**


**GORRE RAMESH,** M.A.LL.B.,
ADVOCATE, HIGH COURT OF TELANGANA
& STATE PRESIDENT

**D. JANAKI RAMA RAO**
STATE VICE PRESIDENT

**K. RAMANATHAM**
STATE SECRETARY GENERAL


Date : ..........................

44. సింగరేణిలో ఓపెన్ క్యాస్ట్ మైనింగ్‌లను నిలిపివేసి బొగ్గు గని కార్మికులకు ఉద్యోగ వసతి కల్పించి ప్రమాదాలకు గురి కాకుండా రక్షణ చర్యలు చేపడతాం.
45. కోర్టుల సంఖ్యను, జడ్జీల సంఖ్యను పెంచి కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. న్యాయవ్యవస్థలో కూడ అన్ని స్థాయిలలో రిజర్వ్వేషన్ సౌకర్యం కల్పినస్తాము.
46. పేదలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తాము
47. గల్ఫ్ దేశాలలోని భారతీయుల కష్టాలను తొలగించి ఆ దేశాలలో ఖైదు చేయబడ్డ ఖైదీలను విడిపించేలా చర్యలు తీసుకుంటాం.
48. వ్యవసాయ రంగానికి సంబంధించి నకిలీ విత్తనాల్ని అరికట్టి ఇశ్రాయేల్ వ్యవసాయ పద్ధతిని అమలు చేస్తాం. పంటలకు భీమా సౌకర్యాన్ని కల్పిస్తాము. రైతులకు 10 లక్షల భీమా సౌకర్యం కల్పిస్తాము. ఆత్మహత్యలు లేని రైతు రాజ్యాన్ని నిర్మిస్తాము.
49. 60 గజాల స్థలాలు గల ఆస్థికి ఆస్థి పన్ను మినహాయించబడును.
50. ప్రభుత్వ మేర్పడిన అరు నెలల్లోనే ఎస్‌సి, ఎస్‌టి. బిసి, మైనారిటీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయబడును.
51. కేంద్రీయ విద్యాలయాల్లో ఉద్యోగస్థుల పిల్లలకు పూర్తి ఫీజు మాఫీ చేసినట్లుగానే రాష్ట్ర విద్యాలయాల్లో కూడ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 50%, ప్రైవేట్ ఉద్యోగస్తులకు 75% ఫీజు రాయితి కల్పించబడును.

పై సౌకర్యాలన్నీ ప్రజలకు అందాలంటే పేదలకు రాజ్యాధికారమే
ఏకైక లక్ష్యంగా ఆవిర్భవించిన

**ఎన్నికల ప్రణాళిక నిర్వహణ కమిటి**

**తెలంగాణ లేబర్ పార్టీ**

**తెలంగాణ రాష్ట్రం**


సెల్ : 9394843933, 8099905278